GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 16-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# సర్పంచ్ ఎన్నికల పోరు

- మహేశ్వరం లో సర్పంచ్ కూర్చి దక్కించుకునేదెవరు...?
- మహేశ్వరంలో హెూరా హెూరీగా నడుస్తున్న త్రిముఖ పోటీ...!
- చివరి రోజు జోరుగా ప్రచారం కొనసాగించిన ప్రచార రథాలు...!
- గెలవడం కోసం ఒకరి పై మరొకరు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు




మహేశ్వరం మండలంలో వాడి వేడిగా నడుస్తున్న ఎన్నికల ప్రచారం సర్పంచ్ కూర్చిని కైవసం చేసుకోవడం కోసం ప్రధాన పార్టీలు గట్టి పోటీ ఇస్తున్నట్టు సమాచారం.. పి ఎస్ వై కన్వెన్షన్ హాల్ లో మహేశ్వరం నియోజక వర్గం మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రచారం చివరిరోజు కావడంతో ఆరోగ్యం సరిగ్గా లేకపోయినా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మునగపాటి నవీన్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహేశ్వరం గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన నవీన్ ను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళగలడని, గ్రామంలో ఉన్న ఏ చిన్న సమస్యలైన తన సమస్యగా భావించి వెంటనే పరిష్కరిస్తాడని తెలిపారు, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న గారి లక్ష్మారెడ్డి గ్రామప్రజలను కోరారు.

2లో



## పల్లెల్లో మొదలైన..'గంగిరెద్దులాటలు'

- రంగురంగుల దుస్తులతో అలంకరించిన ఎద్దులు
- గంగిరెద్దులాట సాంప్రదాయ జానపద కళారూపం
- అంతరించిపోయే దశలో సాంప్రదాయ కళా



3లో

## పత్తి రైతులకు స్లాట్ బుకింగ్ కష్టాలు..

- దళారులకు లాభం.. రైతులకు సర్వం నష్టం..
- జనవరి 9వరకు బుకింగ్ లు లేని దుస్థితి..
- స్లాట్ బుక్ కాకుండా రైతుల అవస్థలు.. ఇంటి నిండా కాటన్ తో రైతు గగ్గోలు..

2లో



# గ్రామ ప్రజలకు కృతజ్ఞతలుం-సర్పంచ్ విజయలక్ష్మి పాండు..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** తన గెలుపుకు సహకరించిన కుదాభక్షుల్లి గ్రామ ప్రజలకు, నూతన సర్పంచ్ గా ఎన్నికైన పందుల విజయలక్ష్మి పాండు కృతజ్ఞతలు తెలిపారు.. తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని, నిలబెట్టుకుంటానని, ప్రభుత్వం నుండి అందే ఫలాలను సక్రమంగా ప్రజలకు అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తన గెలుపుకు వెన్నంటే ఉండి, సహాయ సహకారాలు అందించిన మాజీ జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డికి, ఆమె ధన్యవాదాలు తెలిపారు.. నూతన పాలకవర్గానికి పాశం సురేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాలువాలతో సన్మానించారు..అనంతరం నూతన సర్పంచ్ విజయలక్ష్మి



పాండు పాశం సురేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# లీడర్ కావాలంటే మానవత్వం ఉండాలి



**నిజమైన నాయకుడు ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని గెలిపించండి**

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 15(క్రైమ్ మిర్రర్):** లీడర్ కావాలంటే ప్రజలల్లో మానవత్వం ఉండాలి అది ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రచార ర్యాలీని ప్రాచీన శివాలయం నుండి స్థానిక చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆయన విచ్చేసి మాట్లాడుతూ ఉంగరం గుర్తు పై ఓటు వేసి ఉప్పల విజయలక్ష్మి గెలిపించాలని కోరారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి ఆరోపణలు ఎత్తిచూపుతో వారు మళ్ళీ స్థానిక ఎన్నికల బరిలో ప్రజలను మభ్య పెడుతూ వస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మనం అధికార పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధికి ప్రభుత్వము నుండి పూర్తి సహకారం లభిస్తుందని ప్రజలకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,ఎంపీపీ గుత్తా ఉమాప్రేమ్ చందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్లు దేశిడి నరేందర్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, మాజీ ఎంపీటీసీ బచ్చన గొని గాలయ్య, మోగుదాల శంకరయ్య గౌడ్, పందుల యాదగిరి గౌడ్, రాచకొండ రమేష్ బాబు, సూరపల్లి వెంకటేష్, వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు










# మహేశ్వరంలో సర్పంచ్ ఎన్నికల పోరు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కారిస్తుందని తెలిపారు.అదేవిధంగా బీజేపీ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా పోతర్ల సుదర్శన్ యాదవ్ గెలుపు కోసం మహేశ్వరం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ విస్తృత ప్రచారం చేశారు బిజెపి పార్టీ బలపరిచిన పాతర్ల సుదర్శన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మహేశ్వరం గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మహేశ్వరం లో సర్పంచ్ పోటీ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గద్ద గూటి ఎట్టయ్య ముదిరాజ్ మహేశ్వరం గ్రామ ప్రజలకు సేవలందించడానికి పోటీలో నిలిచారు మహేశ్వరాన్ని మచ్చలేని గ్రామంగా ఏర్పాటు చేస్తానని తెలుపుతూ..కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. 14 వార్డులు సుమారు 8500 ఓట్లు ఉన్న మహేశ్వరం లో ప్రజలు ఎవరికి సర్పంచ్ కుర్చీని పట్టం కడతారని ఉత్కంఠ భర్తగా ఎదురుచూస్తున్న నాయకులు. ఇంతకు ఈ ఉత్కంఠభరితమైన సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది.

# పత్తి రైతులకు స్లాట్ బుకింగ్ కష్టాలు..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** పత్తి రైతుల పాలిట స్లాట్ బుకింగ్ సిస్టమ్, కంట తడిని పెట్టిస్తుంది.. తన పంటను తాను అమ్ముకోవడానికి కూడా, కొత్త రకం నిబంధనతో నడ్డి విరుస్తుంది.. ఇదే అదునని భావిస్తున్న దళారులు, స్లాట్ లోని లొసుగులను పట్టుకొని, రైతులకు స్లాట్ బుక్ కాకుండా వారే ఎక్కువగా స్లాట్ చేసుకునే పరిస్థితి కనపడుతుంది.. సెలవు రోజుల్లో కూడా స్లాట్ లను ఓపెన్ చేసి, నేరుగా దళారులతో కుమ్మక్కై, జనవరి 09 వరకు కూడా రైతులు పత్తిని అమ్ముకునే, పరిస్థితి లేకుండా చేశారని రైతులు గగ్గోలు పెడుతున్నారు.. సెలవు దినాలలో స్లాట్ లు ఎలా బుక్ అయ్యాయని, ఇదంతా దళారుల జేబులు నింపడానికే అధికారులు ఆడుతున్న కుట్ర అంటూ, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పండించిన పంటను అమ్ముకునే పరిస్థితి, లేకుండా పోతుందని కన్నీటిపర్యంతం అవుతున్నారు. ప్రభుత్వాలు మారినా రైతు తల రాత మారలేదని, తమ బాధను వ్యక్తపరుస్తున్నారు.. సిసిఐ కొనుగోలు జనవరి 9 నాటికి ముగుస్తుందని, తరువాత కొనుగోలు నిలిపివేస్తారని సమాచారం. ఇది గమనించిన కొందరు ఈ దుస్సాహసం చేసి ఉంటారని, ఆరోపిస్తున్నారు రైతులు.. పత్తి కొనుగోలు గడువును పెంచాలని, అకాల వర్షాల కారణంగా ఆగం అయిన రైతులను, ప్రభుత్వం ఆదుకుంటూ, కొనుగోలు ప్రక్రియను మరి కొద్ది రోజులకు పెంచాలని రైతులు కోరుతున్నారు..

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామ శివారులో వలిగొండ తొర్రూర్ మెయిన్ రోడ్డు పై డీసీఎం వాహనం బైకును ఢీకొట్టడంతో కుకట్ల హరీష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని.మరణించిన వ్యక్తిది పోచారం గ్రామం పెద్దవంగర మండలం మహబూబా బాద్ జిల్లా,డీసీఎం వాహనం డ్రైవర్ అతివేగంగా వాహనాన్ని నడుపుతూ బైక్ పై వస్తున్న వ్యక్తిని ఢీకొట్టడం జరిగింది. డీసీఎం డ్రైవర్ పేరు మేడిపల్లి దినకర్ గా గుర్తించినట్లు,కుకట్ల సతీష్ మృతుని అన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

# పల్లెల్లో మొదలైన..'గంగిరెద్దులాటలు'



**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** పల్లెల్లో మొదలైన గంగిరెద్దుల ఆట సంక్రాంతి పండుగకు ప్రధాన ఆకర్షణబీ రంగురంగుల దుస్తులు, గజ్జెలతో అలంకరించిన ఎద్దులు, సన్నాయి నాదంతో ఇంటింటికీ తిరుగుతూ 'అమ్మగారికీ దండం పెట్టు, అయ్యవారికీ దండం పెట్టు' అంటూ విన్యాసాలు చేస్తాయి, ఇది తెలుగు జానపద సంస్కృతిలో భాగం, అయితే ఆధునికీకరణతో ఈ సంప్రదాయం అంతరించిపోతోంది, యువత పట్టణాలకు వెళ్లడం వల్ల దీనికి ఆదరణ తగ్గుతోందని.

**గంగిరెద్దుల ఆట విశేషాలు:**

సంక్రాంతి పండుగకు దాదాపు నెల ముందు ప్రారంభమై, పండగ ముగిసే వరకు కొనసాగుతుంది. ఎద్దులకు రంగురంగుల దుస్తులు, మెడలో గజ్జెలు కట్టి, కొమ్ములకు రంగులు వేసి అలంకరిస్తారు. గంగిరెద్దుల వాళ్ళు సన్నాయి ఊదుతూ, పాటలు పాడుతూ ఎద్దులతో విన్యాసాలు చేయిస్తారు. ఇంటి ముందు 'అమ్మగారికీ దండం పెట్టు, అయ్యవారికీ దండం పెట్టు' అని చెప్పి దీవెనలు అందిస్తారు. ఇంటికి లక్ష్మీ కళ వస్తుందని, పండుగ సందడి పెరుగుతుందని ప్రజలు భావిస్తారు. ఇది తెలుగువారి సంస్కృతికి, పల్లె వాతావరణానికి ప్రతిబింబం.

**ప్రస్తుత పరిస్థితి:**

పట్టణీకరణ, ఆధునిక జీవనశైలి వల్ల ఈ సంప్రదాయానికి ఆదరణ తగ్గిపోయింది. గంగిరెద్దులను ఆడించే కుటుంబాలు సంచార జీవితం గడుపుతూ, యాచనపై ఆధారపడి జీవిస్తున్నాయి, వారి బతుకులు ఇబ్బందుల్లో ఉన్నాయి. ఈ అరుదైన జానపద కళను కాపాడుకోవడానికి, పిల్లలకు సంక్రాంతి సంబరాల గురించి చెప్పేటప్పుడు గంగిరెద్దుల ప్రాముఖ్యతను వివరించాలి. మీ ఊరిలో గంగిరెద్దులు వస్తే, వారి ప్రదర్శనను ఆస్వాదించి, వారికి సహాయం చేయడం ద్వారా ఈ సంప్రదాయాన్ని ప్రోత్సహించవచ్చు.

# గుండెపోటుతో మరణించిన కాటంరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- ఎస్సీ కాలనీ ప్రజలు 1 లక్ష 36 వేలు
- మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి 50 వేలు
- కుటుంబసభ్యులకు అందజేత

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన కాటంరాజు స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగి ఓటమికి గురై,గుండెపోటుతో మరణించారు..విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కాటమరాజు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు..దహన సంస్కారాలకు 50 వేల రూపాయలు అందజేశారు.మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాటమరాజు మరణం పార్టీకి తీరనిలోటని , ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం, మండల నాయకులు మదనబోయిన పరమేష్, సర్పంచ్ గజ్జల బాలరాజు,నందిపాటి వెంకన్న,పూల వెంకన్న పాల్గొన్నారు. ఎస్సీ కాలని ప్రజలు 1లక్ష 36 వేలు అందజేత గుండెపోటుతో మరణించిన కాటమరాజు



కుటుంబానికి కిష్టాపురం గ్రామ ఎస్సీ కాలనీ వాసులు అండగా నిలిచారు.చందాలు వేసుకొని. 1,లక్ష 36 వేల రూపాయలు కుటుంబసభ్యులకు అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు..గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు..

# ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేలా చెరువుల అభివృద్ధి జరగాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** చందనం చెరువు అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం చందనం చెరువును సందర్శించి పలు విషయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ 2021వ సంవత్సరంలో చెరువు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపగా ప్రస్తుతం 2కోట్ల 25లక్షలు మంజూరు అయినట్లు, మంజూరైన నిధుల ద్వారా చెరువు కట్ట లోపలి భాగం చుట్టూ రాళ్లతో కట్టి, బయట నుండి డ్రైనేజీ నీళ్లు చెరువులకు రాకుండా కట్టుదిట్టం చేసే ప్రణాళిక, బాటసారులకు అనుకూల ఉండే విధంగా బాటలు తయారు చేసి చెరువు చుట్టూ పచ్చని చెట్లు నాటి, వీధి దీపాలతో చెరువు చుట్టూ ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించే విధంగా అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సునీత, విజయలక్ష్మి, అంజయ్య, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# మాట ఇచ్చిన... నిలబెట్టుకుంటా...

- పడకల్ గ్రామపంచాయతీ అభివృద్ధి చేసి చూపిస్తా!
- జిల్లాలోనే పడకల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..
- పడకల్ సర్పంచ్ దోకూరి సునీతా ప్రభాకర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(తలకొండపల్లి):** ఇచ్చిన మాట ప్రకారం పడకల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని రంగారెడ్డి జిల్లా పడకల్ గ్రామ సర్పంచ్ దోకూరి సునీతా ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మలిదశ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా డొకోరి సునీత ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం పడకల్ గ్రామంలో భారీ విజయవత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాలుస్తూ డీజే పాటలతో గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పడకల్ గ్రామాన్ని సొంత నిధులతోనూ.. ప్రభుత్వం నిధులతో అన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధిలో జిల్లాలోనే అగ్రగామిగా నిలుపుతానని హామీ ఇచ్చారు.

# చైతన్యంతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి : చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలంటూ కోరిన మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. రాష్ట్రంలో జరుగుతున్న మూడో విడత స్థానిక సంస్థలలో భాగంగా మహేశ్వరం, కందుకూరు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను ఆశీర్వదించాలని, పదేళ్ల పాటు ప్రజలను పట్టించుకోకుండా కేవలం తమ అభివృద్ధిని మాత్రమే చూసుకున్న బిఆర్ఎస్ పార్టీకి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరుతు, ఈనెల 17న జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన అభ్యర్థులను భారీ మేజార్టీతో గెలిపించాలని, తొలి, రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా హస్తం పార్టీదే హవా కొనసాగగా ఎన్నిక కాబడిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు కూడా చైతన్యంతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేయాలని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రైతు రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పారిజాత నర్సింహారెడ్డి నియోజక వర్గ ప్రజలను కోరారు.

## నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా శీలం వెంకటలక్ష్మి

- ఉప సర్పంచ్ గా మద్దినేని మహేష్



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఉప సర్పంచ్ మద్దినేని మహేష్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సర్పంచ్ మరియు వార్డు మెంబర్లతో కలిసి గ్రామమును అభివృద్ధి బాటలో నడిపిస్తామని తెలిపారు అదే విధంగా నేలకొండపల్లి పట్టణ పుర ప్రముఖులకు స్త్రీ పురుషులకు విద్యావంతులకు మేధావులకు యువతి యువకులకు పెద్దలకు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా నాకు ఓటేసినటువంటి అందరికీ ధన్యవాదాలు ఎన్నికల్లో ఓటమి గెలుపు సహజమే ఓడిపోయినటువంటి వారు బాధపడాల్సిన అవసరం లేదు చింతించాల్సినటువంటి అవసరం లేదు కష్టేఫలి అనేటువంటి సూత్రాన్ని పాటించి నాకు ఓటేసి గెలిపించినటువంటి నేలకొండపల్లి ప్రజానీకానికి నా శిరసు వంచి మీపాదాలకు నమస్కారం చేసుకుంటున్నాను అన్ని పార్టీల నాయకుల కలయికతో మన నేలకొండపల్లి పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందామని మీ అందరి ఆశీస్సులు నాపై ఉండాలని కోరుకుంటున్నాను ఎప్పుడు మీ శ్రేయోభిలాషి మీరందరు సుఖ సంతోషాలతో ఉండాలని అన్ని మతాల దేవుళ్లను ప్రార్థిస్తున్నాను ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి వార్డ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కుంభం ను కలిసిన డి సి సి ఉపాధ్యక్షుడు వాకిటి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి పద్మ అనంతరెడ్డి ఆదివారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అరూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వాకిటి పద్మా అనంతరెడ్డి బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి సుక్క ముత్యాలు విజయం దుందుభి మోగించిన సందర్భంగా సోమవారం డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో అరూరు గ్రామం నుండి భారీ ర్యాలీగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసం వరకు చేరుకొని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సుక్క ముత్యాలు తో పాటు వార్డ్ మెంబర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,ఉప సర్పంచ్ గొట్టేటి సత్యనారాయణ,వార్డ్ మెంబర్లు రేఖ మచ్చ గిరి యాదవ్ కసిరబోయిన మచ్చగిరి యాదవ్ వేముల అనిల్ పులగూర్ల మచ్చ గిరి కేదారి మనిషా నరేష్ ఎలిమినేటి సురేష్,బాలరాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాములపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ దే పై చేయి..

- ఓటింగ్ వరకే రాజకీయాలు తర్వాత అంతా ఒకటే
- ఎలాంటి వివక్ష చూపకుండా అభివృద్ధికై పోరాడుతా
- గ్రామ ప్రజలకు అందవలసిన సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తా
- ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుకు ప్రత్యేక కృతజ్ఞతలు
- గ్రామ నూతన సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య వెల్లడి

**క్రైమ్ మిర్రర్, మాడుగులపల్లి ప్రతినిధి:** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ప్రత్యర్థులపై పై'చేయి' సాధించారు. మొదటి విడతలో జరిగిన మెజారిటీ స్థానాల్లో గెలుపొందిన కాంగ్రెస్ హవా రెండవ విడతలోనూ కొన సాగింది. నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండలం, పాములపహాడ్ గ్రామంలో ఆదివారం జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కునుకుంట్ల అంజయ్య యాదవ్ తన ప్రత్యర్థి పై 48 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయం అందరికీ తెలిసిందే.. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మొదటిసారి మాట్లాడారు.. మొదటగా నాపై నమ్మకంతో నాకు పార్టీ టికెట్ ఇచ్చిన మిర్యాలగూడ శాసనసభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి కి నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. నాకు అన్ని విధాల స్థాయి శక్తుల అండగా నిలిచి నా గెలుపు కొరకు రాత్రి, పగలు శ్రమించి నా గెలుపుకు ఆస్కారమైన మా గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు హరికృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు గిరి యాదవులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు.



**గ్రామ అభివృద్ధికై ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**

ఓటింగ్ వరకే రాజకీయాలు తర్వాత అందరూ సమానమేనని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.. ఎలాంటి వివక్ష చూపకుండా గ్రామ అభివృద్ధికై పోరాడుతానని,



ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందే విధంగా చూడడమే నా యొక్క లక్ష్యం అని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని కలుపుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని హామీ ఇచ్చారు.

**అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు**

నాపై నమ్మకంతో గ్రామ సర్పంచిగా ఓటు వేసి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్న అని ప్రతిపాదించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు అంటూ ఇలాగే ఐదు సంవత్సరాలు నాకు అండగా నిలవాలని నిలుస్తారని కోరుకుంటున్నాను అని మళ్లీ ఒకసారి గ్రామ ప్రజలకు పార్టీ కార్యకర్తలకు సీనియర్ నాయకులకు అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు...

# సింగరేణి గుర్తింపు సంఘం గెలిచి రెండు సంవత్సరాలు అవుతున్న కార్మిక సమస్యలు పరిష్కరించలేదు

**మందమర్రి టౌన్ డిసెంబర్ 15 క్రైమ్ మిర్రర్:** సింగరేణి ఎన్నికలలో గుర్తింపు సంఘం గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కార్మికుల సమస్యలు ఏ ఒక్కటి పరిష్కరించలేదని సోమవారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్టియుసి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి డిసెంబర్ నెలతో రెండు సంవత్సరాలు గడుస్తున్నాదాని గత యూనియన్ ఎన్నికలలో గెలిచిన గుర్తింపు సంఘం కార్మికుల యొక్క ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని అన్నారు. కార్మికుల సొంతింటి పథకం, ప్రిక్స్ ఇన్కమ్ టాక్స్ రద్దు, పేరు మార్పులు కార్మికులు ఆశించిన సమస్యలను మేనేజ్మెంట్ తో చర్చలు జరిపి అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు.గుర్తింపు సంఘం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించలేని పక్షంలో మిగతా గుర్తింపు సంఘాలను కలుపుకొని పోయి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. గుర్తింపు సంఘాన్ని కార్మికులు సమస్య గురించి నిలదీసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని సంబంధించిన యూనియన్ ని అడగండి అని తమపై నెట్టివేసి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఐఎన్టీయూసీలో పెరుగుతున్న కార్మిక చేరికలను చూసి ఓర్వలేకనే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐఎన్టియుసి మీద నెట్టివేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.సింగరేణి మేనేజ్మెంట్ దూకుడుగా వ్యవహరిస్తూ గతంలో వంద మస్టారులు లేకుంటే డిస్మిస్ చేస్తామన్న యాజమాన్యం ఇప్పుడు 150 మస్టర్లు లేకుంటే డిస్మిస్ చేస్తామని యాజమాన్యం చెప్పడం చాలా బాధాకరంగా ఉందన్నారు. 100 మస్టర్లు చేయని కార్మికుడు 150 మస్టారు ఏ విధంగా చేస్తారని



ఎక్కువమంది కార్మికులను డిస్మిస్ చేయడానికి ఈ యొక్క దందువ వైఖరి అవలంబిస్తూ కార్మికుల పొట్ట గొట్టె దిశగా నడుస్తుందని చెప్పారు.భారత రాజ్యాంగ బద్ధమైనటువంటి ఎన్నికలలో కార్మికులు సేవలందిస్తున్నారని వారికి కట్టియవలసిన టి ఏ డి ఏ ఓడీ లను సింగరేణి యాజమాన్యం వారికి ఇప్పించడంలో విఫలం అవుతుందని తెలిపారు.ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఈ యొక్క సమస్యలపై రివ్యూ మీటింగ్ పెట్టి సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో వివిధ మంత్రులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని త్వరలోనే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించబడతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ వైస్ ప్రెసిడెంట్ కాంపల్లి సమ్మయ్య,ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య,డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై సత్యనారాయణ,కేంద్ర సెక్రటరీ పి వెంకటస్వామి,జాయింట్ సెక్రెటరీ జగన్నాథ చారి,కనకయ్య, ఓదెలు,బాబు,తిరుపతి సదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీ రాములు వర్ధంతి వేడుకలు

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమ చంద్రకాంత్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారి ప్రాణ త్యాగాన్ని గుర్తు చేసుకొని భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కొరకు ఎంతగానో కృషి చేసి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని పోరాటం చేశారు అప్పటి ప్రభుత్వం స్పందించక పోవడంతో 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారని స్మరించుకున్నారు .కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు భీమ చంద్రకాంత్ , భీమ కిషోర్ కుమార్ , వారణాసి సతీష్ కుమార్ , శ్రీనివాసులు , శంకర్ , యాదగిరి , రాజు ,సుదర్శన్ ,లక్ష్మయ్య , బస్వరాజు , రమణ , విజయ్ , నరహరి , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

## రాజ బహదూర్ వెంకటరామారెడ్డి భావితరాలకు ఆదర్శం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** సబ్బండ కులాలకు అనేక విధాలుగా చేయూతనిచ్చి భావితరాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నతమైన గొప్ప వ్యక్తి రాజ బహదూర్ వెంకటరామారెడ్డి అనీ మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జిల్లెలగూడ రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చందన చెరువు కట్టపై స్థాపించిన రాజ బహదూర్ వెంకటరామారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# ఖనిజ సంపదను రక్షించుకోవాలి

**డెక్కన్ లో 31వ గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ వారోత్సవాలు**

**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** 31వ గనుల పర్యావరణ మరియు ఖనిజ సంరక్షణ వారోత్సవాలను సోమవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం డెక్కన్ సిమెంట్స్ లోని భవానిపురం సున్నపురాయి గనిలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వర్క్స్ ఎన్. శ్రీనివాసరాజు జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ వారోత్సవాలు డిసెంబర్ 15వ తేదీ నుండి 20వ తారీకు వరకు జరుగుతాయని తెలిపారు. ఖనిజ సంపద దేవుడిచ్చిన వరం అని దాన్ని బాధ్యతాయుతంగా పర్యావరణానికి హాని కలగకుండా వినియోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మైన్స్ డి.కళ్యాణ చక్రవర్తి గనిలో పర్యావరణ పరిరక్షణకు ఖనిజ సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతులు, గని ఉద్యోగులు కార్మికులు తదితరులు హాజరయ్యారు.



# ఘనంగా గీతాంజలి ఒలింపియాడ్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం

- క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించడమే పాఠశాల లక్ష్యం
- ఆపరేషన్ సిందూర్, వార్-2, ఆధారిత ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది





**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** వివి నగర్‌లోని గీతాంజలి ఒలింపియాడ్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవాన్ని అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను మరింత స్మరణీయంగా మార్చారు. విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా "ఆపరేషన్ సిందూర్", "కలియుగం", "వార్%-%2, "తల్లిదండ్రుల విలువలు" అనే ఇతివృత్తాలపై నిర్వహించిన థీమ్ ఆధారిత ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఆపరేషన్ సిందూర్" ప్రదర్శనలో దేశభక్తి, సైనికుల త్యాగం, జాతీయ భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులు హృద్యంగా ఆవిష్కరించారు. కలియుగం, ఇతివృత్తం ద్వారా నేటి సమాజంలో మారుతున్న విలువలు, మంచిచెడుల మధ్య సాగుతున్న పోరాటాన్ని స్పష్టంగా చూపించారు. "వార్%-%2" ద్వారా యుద్ధాల వల్ల కలిగే విధ్వంసం, నష్టాలు, శాంతి అవసరాన్ని బలంగా ప్రతిపాదించారు. తల్లిదండ్రుల ఇతివృత్తం ఆధారంగా చేసిన ప్రదర్శనలో తల్లిదండ్రుల ప్రేమ, త్యాగం, పిల్లల జీవితాలను తీర్చిదిద్దడంలో వారి కీలక పాత్రను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఖురాతుల్ అయెన్ సయ్యదా మాట్లాడుతూ విద్యలో ఉత్తమతతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు.గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి వార్షికోత్సవాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, తల్లిదండ్రులకు తమ పిల్లల విద్యా ప్రయాణాన్ని సమీక్షించుకునే మంచి వేదికగా నిలుస్తాయి అని అన్నారు. వేదికపై తమ పిల్లలు ప్రదర్శించిన ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని చూసి తల్లిదండ్రులు ఆనందం, గర్వాన్ని వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవం గీతాంజలి ఒలింపియాడ్ పాఠశాల అందిస్తున్న సమగ్ర విద్యకు నిదర్శనంగా నిలిచింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డి.ఎస్.పి.కె .శ్రీనివాసరావు, దిల్ రమేష్ వారి ఉపన్యాసం తో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మరింత ప్రోత్సహించి అభినందించారు.

# పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- చెత్తను రోడ్లమీద వేయకుండా చెత్త సేకరించే ఆటో రిక్షాలలో వేయాలి
- స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లో పరిసరాల పరిశుభ్రత మీద ప్రజలలో అవగాహన కోసం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెత్తను రోడ్ల మీద వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అలాగే మీ ఇంటికి వచ్చి సేవలందించే పారిశుధ్య, ఎంటమాలజి,




వైద్య శాఖలకు సంబంధించిన సిబ్బందికి ప్రజలందరూ సహకరించి వారి సూచనలు పాటిస్తూ రోగాలకు దూరంగా ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి జనార్ధన్ రావు, నాగేశ్వరావు, దేవేందర్ రావు, జీవన్ రెడ్డి, జంగారెడ్డి, మహీందర్ రావు, ఎల్లయ్య, బాలాజీ, వెంకటరెడ్డి, రమేష్ సేటు, అశోక్ రావు, జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఏ లు మల్లేష్, వెంకటరెడ్డి, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీకగా నిలుస్తుంది

- 93 బ్లాక్ అధ్యక్షుడు జయకుమార్ గుప్త

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీకగా నిలుస్తోందని కొల్లూరు 02, 93 బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్త తెలిపారు. బ్లాక్ లోని 901 నివాసి, సీనియర్ నాయకుడు, బ్లాక్ సభ్యుడు ఫిరోజ్ కుటుంబ సభ్యులు నిర్వహించిన గ్యార్వి షరీఫ్ వేడుకకు జయకుమార్ హాజరై ప్రార్థనలు చేసి ఫిరోజ్



దంపతులను శాలువతో సత్కరించారు. అన్ని మతాల ప్రజలు ఐక్యతతో కలిసి పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆల్విన్ కాలనీ ఫేస్ 1 ఫేస్ 2 లను ఒకే డివిజన్లో ఏర్పాటు చేయాలి..

బల్గూరి రంగారావు

**కూకట్ పల్లి, డిసెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ కు చెందిన ఆల్విన్ కాలనీ డివిజన్లోని ఫేస్ ..01, ఫేస్ ..02ను కలిపి నూతన డివిజన్ గా ఏర్పాటు చేయాలని కంటెస్టెడ్ కార్పొరేటర్ బల్గూరి రంగారావు స్థానిక నేతలతో కలిసి సోమవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతిని అందిస్తూ విజ్ఞప్తి చేశారు. ఇటీవల డివిజన్ల విభజనలో భాగంగా ఆల్విన్ కాలనీ 246 డివిజన్ గా ఏర్పాటు చేశారు. అయితే ఆల్విన్ కాలనీకి సంబంధించిన ఫేస్ .01 ఇతర డివిజన్లో కలపగా, పేస్.02ను మాత్రం ఆల్విన్ కాలనీ డివిజన్లో ఉంచారు. అయితే ఫేస్ వన్, ఫేస్ టు లతో కలిపి ఆల్విన్ కాలనీ డివిజన్ గా ఏర్పాటు చేయడం ద్వారా పౌర సేవలు సమానంగా అందడంతో పాటుగా పరిపాలన సులభతరంగా మారుతుందని కమిషనర్ కు వివరించారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ , ఫేస్ టు లను ఒకే డివిజన్లో ఉండేలా చూడాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేతలు సంపత్ రెడ్డి , కృష్ణ గౌడ్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజనపై జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సమస్యలను పరిష్కరించాలని కోరిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, పీసీసీ సభ్యులు, డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** జీహెచ్ఎంసీ పునర్విభజనలో కొన్ని డివిజన్లకు సంబంధించి ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరుతూ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు కాంగ్రెస్ నేతలు వినతి పత్రం అందించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్య పరిష్కారమయ్యేందుకు పై అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, లక్ష్మయ్య, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎండీ హుస్సేన్, డివిజన్ అధ్యక్ష్యులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, రాము, ఫణింద్ర కుమార్, చిటుకోరి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిరు పేదలకు ఎల్లప్పుడు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరకంటి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అల్లాపూర్ డివిజన్ లో కొత్తగా ఏర్పాటు అవుతున్న గాయత్రి నగర్ డివిజన్ 254 లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, విధానాలను నచ్చి చేరుతున్న 100 మంది ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ స్వాగతం పలుకుతు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తాయని స్పష్టం చేశారు. అలాగే దేశంలో ఘనమైన చరిత్రగల పార్టీ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ, సంక్షేమ పథకాలలో ఉచిత బస్సు, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ (పది లక్షల ఆరోగ్య భీమా), ప్రజా ప్రభుత్వం తరపున డ్వాక్రా మహిళా గ్రూపులకు పెట్రోల్ పంపులు, ఆర్టీసీ బస్సుల కాంట్రాక్టులు ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాబోయే రోజులలో అర్హులైన ప్రజలందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూస్తానన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో పాత డివిజన్ల తో పాటు కొత్తగా ఏర్పాటైతున్న 15 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ జండా ఎగురుతే నియోజకవర్గం లో ఇంటిగ్రాటెడ్ స్కూల్స్, విధ్యా, వైద్యం, స్థానిక సమస్యలు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజి, కమ్యూనిటీ హాల్స్ ఇతర అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నరసింహ యాదవ్, విట్టల్ రెడ్డి, కనకయ్య, రేష్మ, రవి ముదిరాజ్, సుంకన్న, రంగా రావు, జమీర్, రఘుపతి రెడ్డి, సప్పిడి భాస్కర్, రవి ముదిరాజ, అహమ్మద్, పల్లపు వేణు, జమీల్, రంగారావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు చర్యలు

- ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- నియోజకవర్గంలో 43 సమస్యాత్మక గ్రామాలుగా గుర్తింపు
- హుజూర్నగర్ సీఐ చరమంద రాజు
- 368 మంది తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్
- ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని హుజూర్ నగర్ సీఐ చరమంద రాజు అన్నారు.ప్రస్తుతం జరుగుతున్నటువంటి గ్రామపంచాయతీ ఎలక్షన్ల లో భాగంగా మూడో విడతలో జరగబోయే గ్రామపంచాయతీ ఎలక్షన్స్ లో హుజూర్నగర్ సర్కిల్ పరిధిలోని మొత్తం 114 గ్రామపంచాయతీలు, 1018 వార్డు లలో ఎన్నికలు జరగవలిసి ఉండగా వాటిలో మొత్తం 18 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడం వలన మిగిలిన 96 గ్రామపంచాయతీలకు తేదీ 17.12.2025 రోజున ఎలక్షన్ జరగబోతున్నాయి. ఇట్టి ఎలక్షన్స్ ను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు హుజూర్నగర్ సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి ఐదు పోలీస్ స్టేషన్ల అధికారియైన హుజూర్నగర్ సిఐ చరమంద రాజు ఐదు స్టేషన్లో ఎస్ఐ లు వారి సిబ్బందితో యుక్తముగా ఇట్టి ఎలక్షన్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని ఉద్దేశంతోటి ఉన్నతాధికారుల సూచనల మేరకు సర్కిల్ పరిధిలోని గ్రామాలలో బెల్ట్ షాపులను నివారించుటకు బెల్టు షాపు నడుపుతున్న వ్యక్తులైన 46 మందిపై కేసులు నమోదు చేసి సుమార్ రూ. 1,94,188/- విలువైన 409 లీటర్ల లిక్కర్ ను స్వాధీనం చేసుకోనైనది. అదేవిధంగా ఇట్టి గ్రామపంచాయతీలో మొత్తం 43 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి, ఎవరితే గ్రామాలలో సమస్యలను సృష్టిస్తారనే సమాచారం మేరకు, రౌడీ షీటర్ లను, అనుమానితులు మరియు గతంలో కేసులు ఉన్నటువంటి వ్యక్తులను మొత్తం 368 మందిని తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయనైనది. అంతేకాకుండా సర్కల్ పరిదిలోని మొత్తం 27 గన్ లైసెన్స్ ఉన్నవారినుండి, మొత్తం గన్స్ ను స్వాదీనం చేసుకొని వాటిని జిల్లా అదికారి కార్యలయం నందు డెపాజిట్ చేయనైనది. ఈ ఎలక్షన్ సంబంధించిన ప్రచారం తేదీ 15.12.2025 సాయంత్రం వరకు జరిపి, పోలింగ్ తేదీకి ముందు 48 గంటల ముందు నిలిపివేయవల్సిన నిబంధన మేరకు, తేదీ 15.12.2025 రోజు సాయంత్రం 05.00 గంటలకు ప్రచారాలను నిలిపివేయడం జరిగింది. ఆ తర్వాత తేదీ 17.12.2025 రోజు ఉదయం 07.00 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుంది. ఆ తర్వాత ఓట్ల లెక్కింపు కార్యక్రమం జరుగుతుంది. కాబట్టి ఇట్టి ఎన్నికలలో సర్కల్ పరిదిలోని ప్రతి ఓటర్ తమయొక్క ఔటు హక్కును సక్రమంగా వినియోగించుకొని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని హుజూర్నగర్ సీఐ ప్రజలను ఈ సందర్భంగా కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్ లకు తన్నీరు శుభాకాంక్షలు..



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-**మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డీలను, యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో, గెలుపొందిన బీఆర్ఎస్ సర్పంచులను హరీష్ రావు శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ, గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని నూతన సర్పంచులకు, వార్డు సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు వారు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, హరీష్ రావు సన్నిహితులు దేశ్ ముఖ్, సర్పంచులు రొక్కం భాస్కర్ రెడ్డి, కమ్మచిచ్చు వెంకటేష్, ఆంబోతు తులసీరామ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# కవిత చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ, ఐడిపిఎల్ భూములపై సర్వే చేయాలి

- పెట్టుబడుల ప్రవాహం స్థానికంగా వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా స్థిరాస్తి రంగానికి కూడా బలాన్ని అందిస్తోంది
- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్):** 2014 నుండి ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకుని స్థానిక ఎమ్మెల్యేపై, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో మా ప్రియతమ నేత రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రపంచ దృష్టిని ఆకర్షించే రెండు అద్భుతాలు ఈ రాష్ట్రంలో జరిగినాయి, తెలంగాణ ప్రజలందరూ చూశారు. గ్లోబల్ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా కూడా హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్కసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందన్నారు. హైదరాబాద్ నగరంలో రోజు రోజుకీ పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా మరో కొత్త నగరాన్ని నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది అన్నారు. ఈ నగరం ఆధునిక సాంకేతికతలతో, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో, విస్తృత ఉపాధి అవకాశాలతో యువతకు ఆశాజ్యోతి గా నిలవాలి. అందుకే సంపూర్ణ ప్రణాళికతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సరికొత్త చరిత్ర సృష్టిస్తోందనీ తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్‌తో పాటు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మకమైన పాలసీలు.. ఇప్పుడు ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో మూడు అగ్రశ్రేణి బహుళజాతి కంపెనీలు తమ జీసీసీ కేంద్రాలను నగరంలో ఏర్పాటు చేయనున్నాయి. ఈ పెట్టుబడుల ప్రవాహం స్థానికంగా వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా.. స్థిరాస్తి రంగానికి కూడా బలాన్ని అందిస్తోంది అన్నారు." గోట్ ఇండియా ట్రిప్ " అనేది గ్రోత్ అంటేనే గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అది ఒక ప్రైవేట్ కార్యక్రమం. ఆ కార్యక్రమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక అవకాశంగా ఉపయోగించుకొన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, విద్యార్థుల, క్రీడాకారుల భవిష్యత్తు కోసం అని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే, పెద్ద ఎత్తున ఈ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతించి హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ఐడిపిఎల్ భూముల గురించి వచ్చింది భూముల గురించి మేము చెప్తున్నా ఐడిపిఎల్ భూముల్లో కూడా ఆ ఐడిపిఎల్ భూములు ఇప్పుడు ఇందిరానగర్ కాలనీ ఉంది అక్కడ దాని గురించి కూడా కొంచెం చెప్పాలి ఎందుకంటే కూకట్ పల్లి నియోజకవర్గం ఐడిపిఎల్ భూముల గురించి కవితమ్మ మీరు వీటి మీద చెప్పారు కదా, మీ దాని గురించి ఎలా ఇచ్చారో, వీటి మీద ఎమ్మెల్యే, కృష్ణారావు మీద అన్ని ఆధారాలు బయట పెడతన్నారు. నేనే బాధితుడిని దానికి ఇలాంటివి ఎన్నిఎమ్మెల్యే వారి షాడో చేసింది ఎంత అవినీతి, అక్రమాలు ఎన్ని ఉన్నాయో ఇవన్నీ కూడా బయటికి రావాల్సిన అవసరం ఉంది. కూకట్ పల్లి నియోజకవర్గం ఐడిపిఎల్ భూముల గురించి, కవితమ్మ చెప్పింది వాస్తవం కొంత, అవాస్తవం కొంత ఉంది. ఈస్ట్ సైడ్ అంతా ఐడిపిఎల్ భూమి ల్యాండ్ కాంపౌండ్ ఉంటది. వాళ్ళేం కబ్జా పెట్టలేదు వాళ్ళు 40 సంవత్సరాల నుంచి అక్కడ నివాసం ఉంటున్న గుడిసె వాసులు, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, అంతకు ముందు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంతకు ముందు ముఖ్యమంత్రి అయిన మొన్న కేసీఆర్ అయినా ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అక్కడ అభివృద్ధి ఏమి జరగలేదు కానీ మా రేవంత్ రెడ్డి మొన్న పార్లమెంట్ సభ్యుడుగా గెలిచిన రోజు నేనే ప్రత్యక్ష సాక్ష్యంగా ఆ రోజు అక్కడ తీసుకెళ్తే న్యాయం చేద్దాం వీళ్ళంతా మొత్తం పాలమూరు జిల్లా నుంచి బతకడానికి వచ్చినోళ్లే పాలమూరు వాసులు అక్కడంతా వీళ్ళకి న్యాయం చేయాలని ఆనాటి మా పార్లమెంట్ సభ్యుడు ఈనాటి ముఖ్యమంత్రి ఆయన గెలిచిన మొట్టమొదటి ఎంపీ ఫండ్స్ నుంచి ఆ బస్తీలో ఫస్ట్ టైం ఇందిరానగర్ బస్తీలో ఫస్ట్ టైం ప్రభుత్వ నిధులతో కార్యక్రమాలు మొదలు పెట్టాం మా ముఖ్యమంత్రి నాయకత్వంలోఆ రోజు నుంచి తర్వాత ఎమ్మెల్యే కొన్ని ఫండ్స్ ఇచ్చి మొత్తం రోడ్స్, డ్రైనేజ్, పనులు అయ్యాయి. వాళ్ళు కబ్జా పెట్టడానికి అక్కడకి పోలేదు, పక్కకు జరగలే వాళ్ళు గుడిసెల్లో వాళ్ళే ఉన్నారు. ఇప్పుడు కవిత ఎమ్మెల్యే గేమ్ లో అక్కడ డెవలప్మెంట్స్ అన్నీ ఆపేశారు. మీరు మీరు కొట్టుకోండి మాకేం అభ్యంతరం లేదు కానీ ఆ డెవలప్మెంట్ దాంట్లో రావద్దు అని కోరుకుంటున్నాం. ఎందుకంటే ఆ రోజు ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యుడుగా ఆ నిధులు ఇచ్చిన రోజు ఆయన జీహెచ్ఎంసి కౌన్సిల్ లో కూడా మాట్లాడాడు. ఆ నిధులు పర్యవేక్షించడానికి మాలాంటి వాళ్ళని ప్రత్యేకంగా పెట్టాడు. అవన్నీ ఆరోజు సద్వినియోగం అయ్యేలాగా చేశాం. మేము ఎమ్మెల్యే కి ఇక్కడి నుంచి ఛాలెంజ్ చేస్తున్నాం ఎమ్మెల్యే మీరు అదే గేమ్ లో భాగంగానే అక్కడ వర్క్ ఆపేశారు మాకు తెలుసు ఆ విషయం. మీకు ఛాలెంజ్ కాదు, మీకు విన్నవిస్తున్నాం. మీ దగ్గర ఉన్న ఆధారాలన్నీ బయట పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి అవినీతి పరుల భరతం పట్టే సమయం ఆసన్నమయింది. ఈయన ఒక్కడే కాదు, మీ ప్రభుత్వం ఉన్న 10 సంవత్సరాల్లో మీ దగ్గర నుంచి మీ అన్న దగ్గర నుంచి మీ బావ దగ్గర వరకు ఈ వందల ఎకరాల భూములు ఎలా వచ్చినయి, వందల ఎకరాల భూములు ఎలా కబ్జా పెట్టారు అని, వీళ్ళ ఆస్తులు ఏంది 2009లో వీళ్లకు ఎంత ఆస్తులు ఉన్నాయి. 2014లో ఎమ్మెల్యే అయినాక ఏంది ఈరోజు పరిస్థితి ఏంది వీళ్ళందరికీ ఇన్నిన్ని లక్షల కోట్ల రూపాయలు, వందల ఎకరాల భూములు ఎలా వచ్చినయి, ఇన్ని బిల్డింగులు ఎలా వచ్చినయి ఇంత ఇన్కమ్ ఎట్లా అయ్యింది. ఆ రోజు ఇన్కమ్ టాక్స్ ఏంది ఈరోజు ఇన్కమ్ టాక్స్ ఏంది నివేదికలు ఇవ్వండి. సమగ్ర విచారణ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మా ఎమ్మెల్యే మీద కూడా సమగ్ర విచారణ చేయాలి. మీ హయాంలో 10 సంవత్సరాల్లో ఉన్న చెరువుల కబ్జాలు, నాలాలు బయటికి తీయాలి. నేనే బాధితుడిని అని చెప్పా మీకు ఇంతకుముందు వీటన్నిటికీ మేము విచారణ జరగాలి. అప్పుడున్న కబ్జాలు, ఇప్పుడున్న కబ్జాలు, అప్పుడున్న అక్రమ కట్టడాలు, పార్కుల కబ్జాలు, నాలాల కబ్జాలు, చెరువుల కబ్జాలు అన్నీ బయటికి రావాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ఈ రోజు ఆ అవకాశం టైం వచ్చింది బయటికి రావాల్సిన పని వచ్చిందని అన్నారు. ఇలా దుర్మార్గమైన ఆటలు కట్టించే టైం వచ్చింది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యేపై ఇందులో ప్రమేయం ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.

## గ్రామ అభివృద్దే నా ఆశయం

- సర్పంచ్ దేశబోయిన బాలస్వామి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన దేశ బోయిన బాలస్వామి యాదవ్ నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అంతేకాకుండా నాపై నమ్మకంతో గ్రామ ప్రజలు నన్ను గెలిపించినందుకు నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 810 వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ వచ్చి పడిపోయి ఉన్నాడని డిసెంబర్ 13వ తేదీన సాయంత్రం 6 గంటలకు 100 డయల్ కు ఫోన్ చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు అక్కడికి వెళ్ళి చూడగా గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. చుట్టూ పక్కల వారి సహాయంతో 108 అంబులెన్స్ ద్వారా పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ లో చికిత్స పొందుతూ 14వ తేదీ ఉదయం 10.29 గంటలకు చనిపోయినట్లు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. గుర్తుతెలియని వ్యక్తి ఎడమ చేతికి పచ్చ బొట్టు, కుడి చేతికి కడియం ధరించి ఉన్నాడని, సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగి నలుపు రంగులో ఉంటాడని, తెలిసిన వాళ్ళు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

## నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయి

- ఏసిపి నరేష్ రెడ్డి, సీఐ నరసింహారాజు,కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, డిసెంబర్ 16 (క్రైమ్ మిర్రర్) :** నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, సిఐ నరసింహారాజు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని గీత నగర్ కాలనీ లో నూతనంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బాలానగర్ జోన్ ఏసీపీ పి .నరేష్ రెడ్డి, బాలానగర్ సీఐ టి.నరసింహ రాజు విచ్చేసి సి సి కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గీత నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి కాళిదాస్, సభ్యులు వై. శ్రీనివాస్ రెడ్డి,, ఆంజనేయ రెడ్డి, సత్యం, శ్రీనివాస్ రెడ్డి, కె. దుర్గా రావు, త్రికోటేశ్వర్ రావు, అవినాష్, బాలరాజు, చంద్రమౌళి స్థానికులు పాల్గొన్నారు.



# ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలు
- నేరేడుచర్ల మండల ఎస్ఐ రవీందర్
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని నేరెడుచర్ల మండల ఎస్ఐ రవీందర్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం నాడు తేదీ 17- 12 - 25 న గ్రామపంచాయతీ ఎలక్షన్స్ థర్డ్ ఫేస్ ఉన్ననందున అందులో భాగంగా నేరేడుచర్ల మండలం సంబంధించిన 16 సర్పంచ్ గ్రామ పంచాయతీలు మరియు 151 వార్డులకు ఎన్నిక ఉన్నందున ప్రజలందరూ చట్టం మీద అవగాహన ఉండి శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలలో పాల్గొనాలని మరియు 144 సెక్షన్ అమల్లో ఉన్నందున



నలుగురికి మించి గుంపులుగా ఉండరాదని హెచ్చరించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్టరీత్యా కేసులు రిజిస్టర్ చేయడం మరియు సత్ప్రవర్తన కొరకు బైండోవర్ చేసిన వారిని బైండ్ డౌన్ చేయించడం జరుగుతుంది అని అన్నారు.

# ముగిసిన ప్రచారం..అభ్యర్థుల్లో హై టెన్షన్

- ముగిసిన మూడవ విడత ఎన్నికల ప్రచారం
- మద్యం, మని పంపిణిలో నిమగ్నమైన అభ్యర్థులు
- ఆపేవారెవరు? అరికట్టేవారెవరు?

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మూడవ విడత ఎన్నికలు జరగనున్న పంచాయతీల్లో అభ్యర్థుల బహిరంగ ప్రచారపర్వం సోమవారం ముగిసింది. ఆయా పార్టీల మద్దతుదారులుగా బరిలో నిలిచిన అభ్యర్థులు గ్రామాల్లో హెూరాహెూరిగా ప్రచారం నిర్వహించారు. ప్రధానమైన పంచాయతీల్లో పార్టీ మద్దతుదారులకు ఆయా పార్టీల మాజీ నాయకులు ప్రచారం చేసి తమ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. ఇప్పటికే అభ్యర్థులు తమ గెలుపు కోసం వార్డుల వారీగా మద్యం పంపిణీ చేయడంతో పాటు డబ్బులు అందిస్తూ తమకు బాసటగా నిలిచి గెలుపునకు కృషి చేయాలని కోరుతున్నారు. ఎన్నికలకు మరొక రోజు



గడువు ఉండటంతో చివరి అస్త్రంగా మద్యం డబ్బులు పంపిణీలో నిమగ్నమయ్యారు. సామాజిక పరంగా ఎవరె-వరూ, ఆయా వార్డుల్లో ఎవరెవరు చెబితే మాట వింటారో వారితో చెప్పిస్తున్నారు. గెలుపుకోసం ఎవరికి ప్రయత్నాలు వారు చేస్తుండటంతో కొన్ని గ్రామాల్లో నువ్వా? నేనా? అన్న చందంగా పోటీ నెలకొంది. విజయం ఎవరిని వరిస్తుందో అన్నది ప్రస్తుతానికి అంతుచిక్కని ప్రశ్నే.

# గ్రామ అభివృద్దే నా ప్రధాన లక్ష్యం

- సర్పంచ్ బద్దం కరుణ పవన్ కుమార్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన బద్దం కరుణ పవన్ కుమార్ రెడ్డి నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ



నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్దే నా ప్రధాన లక్ష్యమని గ్రామానికి సేవ చేయడానికి ముందుకు వచ్చామని పదవి కోసం కాదని గతంలో మా కుటుంబం నుండి రాజకీయంగా పదవులను చేసి గ్రామాన్ని అభివృద్ధి చేశామని మరొక్కసారి గ్రామానికి సేవ చేయాలని సంకల్పంతో వచ్చామని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని,గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు.

# ముగిసిన ప్రచారం - జనసంద్రంగా మారిన సూరారం

- ప్రచార చివరి రోజున హస్తం నాయకుల భారీ ర్యాలీ
- తమ పార్టీ మద్దతుదారులను గెలిపించాలని విస్తృత ప్రచారం

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** భారీ జనసంద్రంగా మారిన సూరారం హెూరెత్తిన 'జై కాంగ్రెస్.. జై శ్రీధర్ బాబు'



నినాదాలు సూరారం గ్రామ సర్పంచ్ ఎన్నికల ప్రచార చివరి రోజున జనసంద్రంగా మారింది. వందలాదిగా తరలివచ్చిన ప్రజలతో సూరారం వీధులు కిటకిటలాడాయి. జై కాంగ్రెస్%ా% జై శ్రీధర్ బాబు..'మేకల శంకరమ్మ 'పర్సు గుర్తు'కే మా ఓటు' అంటూ నినాదాలతో గ్రామం మొత్తం మార్మోగిపోయింది. సూరారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి, మడక ప్రతాప్ రెడ్డి, ఆధ్వర్యంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారానికి ముగింపు పలుకుతూ డప్పు చప్పుళ్ళు, డోలు వాయిద్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీకి భారీ సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కాంగ్రెస్ పార్టీపై తమ మద్దతును స్పష్టంగా చాటారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పాల్గున్నారు

# కంచనపల్లి గ్రామ సర్పంచిగా గెలుపొందిన రేస్ బుచ్చిరెడ్డి

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన రేసు బుచ్చిరెడ్డి నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో గతంలో పోటీ చేసి ఓడిపోవడం జరిగిందని ఈసారి మళ్లీ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే



దృఢ సంకల్పంతో ముందుకు వచ్చి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేశానని గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అంతేకాకుండా నాపై నమ్మకంతో గ్రామ ప్రజలు నన్ను గెలిపించినందుకు నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు.

# పులిగిల్ల గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

- సర్పంచ్ పల్లెర్ల అనూష మల్లేష్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన పల్లెర్ల అనూష మల్లేష్ నా విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి అనంతరం ఆమె



మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలు ఉన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని అంతేకాకుండా గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని గ్రామ ప్రజలు నన్ను గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని తెలిపారు.

# మండలంలోనే వేల్వర్తి గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచుతాం

- సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వేర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా చెముడాల అనిత నర్సింగ్ యాదవ్ నా గెలుపు కోసం కృషి చేసిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలే నాకు ముఖ్యమని గ్రామ అభివృద్ధి కోసమే సర్పంచ్ పదవికి పోటీ చేశానని ఏదో ఆశించి చేయలేదని గ్రామానికి సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు రావడం జరిగిందని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు గ్రామానికి నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండలంలోనే గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు.